www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 11 డిసెంబర్ 2024
5
చిత్తూరు



అత్యాచార నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి -కార్వేటి నగరం: బాలికపై అత్యాచారం కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు కార్వేటినగరం సిఐ హనుమంతప్ప తెలిపారు. సిఐ మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కార్వేటి నగర మండలం గోపిశెట్టిపల్లికి చెందిన దినేష్ ఓ బాలికను ప్రేమ పేరుతో సినిమాకు తీసుకెళతానని చెప్పి అత్యాచారానికి పాల్పడినట్లు సిఐ తెలిపారు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, నిందితుని అరెస్టు చేసి రిమాండుకు తరలించామని సిఐ తెలిపారు.


నిందితుడిని చూపుతున్న సిఐ హనుమంతప్ప

మెరుగైన వైద్య సేవలు అందించండి

వైద్య, మెడికల్ ఆఫీసర్లకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య, మెడికల్ ఆఫీసర్లను కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నుండి జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన పలు అంశాలపై డిఎంఅండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రభావతి దేవి డిసిహెచ్ఎస్ డాక్టర్ ప్రభావతి, సంబంధిత అధికారులతో కలిసి మెడికల్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ సి హెచ్ ఎస్ పోర్టల్‌లో తల్లి, పిల్లల రిజిస్ట్రేషన్ తక్కువగా ఉండడానికి కారణాలు ఏమిటి?' అని మెడికల్ ఆఫీసర్లను కలెక్టర్ ప్రశ్నించారు. ఏఎన్ఎం ఆశా ల ద్వారా ఈ డేటాను వెంటనే అప్లోడ్ చేసి పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వాసు పత్రిలో ప్రసవాలు జరిగేలా క్షేత్ర స్థాయిలో ఉన్న ఏఎన్ఎంలు ఆశ మెడికల్ ఆఫీసర్లు కృషి చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవాలు జరిగే వారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని సకాలంలో వారి ఖాతాలకు జమ అయ్యేలా వారి బ్యాంకులో ఖాతాలకు జమ అయ్యేందు కు శ్రద్ధ పెట్టి పని చేయాలన్నారు. కాన్పులు తక్కువగా చేస్తున్న పిహెచ్‌సి లలోని మెడికల్ ఆఫీసర్లు సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ముఖ్యం గా గర్భవతులను త్వరితగతిన రిజిస్టర్ చేసి వారికి ఇవ్వాల్సిన అన్ని రకాల సేవలను ఎప్పటికప్పుడు ఇవ్వటం, అన్ని కాన్పులు ప్రభుత్వ హాస్పిటల్‌లోనే జరిగేటట్లు చూడటం, కాన్పు తర్వాత బాలింతలకు సకాలంలో సేవలు తప్పక అందేలా చర్యలు చేపట్టాలన్నారు. చంటి బిడ్డలకు ఇవ్వవలసిన వ్యాధి నిరోధక టీకాలు ప్రకారం నూరు శాతం వ్యాక్సినేషన్ చేయాలని, హైరిస్కు గర్భిణులకు గుర్తించి, రక్తహీనత లేకుండా అన్ని రకాల సేవలు అందించాలన్నారు. మొదటి కాన్పుకు , ఇద్దరు ఆడపిల్లలు పుట్టిన వారికి ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన ద్వారా 6 వేలు రూపాయలు ఇప్పించడం, ఐరన్ మాత్రలు గర్భిణీకి ప్రతి నెలా ఇస్తూ ఎప్పటి కప్పుడు రక్త పరీక్ష చేస్తూ రక్తహీనత లేకుండా చేయాలన్నారు. అత్యవసర పరిస్థితులలో గర్భిణికి అవసరమైన అదనపు నిధులను ఖర్చు చేయాలని ఆదేశించారు.

గుక్కెడు తాగునీరిచ్చి ఆదుకోండి..

ఖాళీ బిందెలతో నిరసన

ప్రజాశక్తి - రామకుప్పం: తాము తీవ్ర తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నామని, తక్షణం గుక్కెడు నీటిని అందించి ఆదుకోవాలని కోరుతూ మండలంలోని వీర్నమల గ్రామస్తులు ఖాళీ బిందెలతో రహదారిపై మంగళవారం బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 రోజులుగా గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా వుందని సమీప పంట పొలాల్లోని బావి, బోర్లను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రోడ్డులో రాకపోకలు అడ్డగించి తాగు నీటి సమస్యను పరిష్కరించాలని నినాదాలు చేశారు. విషయం తెలుసు కున్న టిడిపి నేతలు అక్కడికి చేరుకుని తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు ధర్నాను విరమించారు.



ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజలు

ముందస్తు చర్యలు చేపట్టండి

మలేరియా జిల్లా అధికారి డాక్టర్ అనీల్‌కుమార్


సమీక్షిస్తున్న జిల్లా మలేరియా అధికారి డాక్టరు అనీల్‌కుమార్

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్ : మలేరియా నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని మలేరియా జిల్లా అధికారి డాక్టరు అనిల్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఓ ప్రభావతి దేవి ఆదేశాలతో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సబ్ యూనిట్ అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిల్ మాట్లాడుతూ అక్కడక్కడ మలేరియా, డెంగీ కనిపిస్తోందని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని లార్వాలు ఉన్న అన్ని ఏరియాలలో స్ప్రేయింగ్ చేపట్టాలని తెలిపారు. అందరూ పారామెడికల్ సిబ్బందితో మానిటర్ చేస్తూ అవగాహన కల్పించాలన్నారు. దోమలు వ్యాపించకుండా, దోమలు కుట్టకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహనను పారామెడికల్ సిబ్బంది ద్వారా గ్రామాల్లో నిర్వహిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ రామచంద్రా రెడ్డి, సబ్ యూనిట్ అధికారులు పాల్గొన్నారు.

మెనూ పాటించకపోతే చర్యలు: డిప్యూటీ డీఈవో

ప్రజాశక్తి- విజయపురం: మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించకపోతే చర్యలు తీసుకుంటామని పుత్తూరు డిప్యూటీ డీఈవో ప్రభాకర్ రాజు పేర్కొన్నారు. మండలంలోని జంబాడ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మంగళవారం పుత్తూరు డిప్యూటీ డీఈవో తనిఖీ చేసి నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెను ప్రకారమే భోజనం అందించాలని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో హరిప్రసాద్‌వర్మ,, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న పుత్తూరు డిప్యూటీ ఈవో ప్రభాకర్ రాజు

గోకులం షెడ్ల నిర్మాణ పురోగతిపై శ్రద్ధ వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: పాడి పశువుల సంక్షేమానికి చేపట్టిన గోకులం షెడ్ల నిర్మాణంలో కొన్ని మండలాలలో పురోగతి తక్కువగా వుందని షెడ్ల నిర్మాణ పురోగతిపై శ్రద్ధ వహించి పని చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో గోకులం షెడ్ల నిర్మాణ పురోగతి పై పశుసంవర్ధక శాఖ ఏడీలు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీలు, ఏపీఓ లు తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాడి పశువుల పెంపకానికి అనువుగా గోకులం షెడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత అంశంగా చేపట్టిందని, ఈ కార్యక్రమాన్ని సజావుగా క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు పశు సంవర్ధక శాఖ అధికారులు, ఏపీడీలు, ఏపీఓలు సమన్వయంతో పనిచేసి మండ లాలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. ఇదివరకే గోకులం షెడ్ మంజూరు చేసినా నిర్మాణాలు చేపట్టని వారికి పది రోజుల్లో నిర్మాణాలు మొదలుపెట్టేలా అవగాహన కల్పించి పనులు ప్రారంభించాలని లేకుంటే వాటిని రద్దు చేస్తామని హెచ్చరించారు. షెడ్ల నిర్మాణం పూర్తయిన వెంటనే బిల్లులు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పనులు పూర్తయిన వెంటనే ఎం బుక్ రికార్డు చేసి బిల్లులు అప్లోడ్ చేయాలని నిధుల కొరత లేదని పాడి రైతులకు ఈ విషయంపై అవగాహన పెంచి నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా పనిచేయాలన్నారు. బిల్లులు అప్లోడ్ చేసిన వెంటనే నిధులు వారి ఖాతాలకు జమ చేస్తామని తెలిపారు. మండల స్థాయి పశుసంవర్ధక శాఖ సహాయకులను పూర్తిగా భాగస్వామ్యం చేసి రైతులతో స్వయంగా మాట్లాడి నిర్మాణాలు జరిగేలా మరింత బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. గోకులం షెడ్ల నిర్మాణంలో ఏపీడీలు ఏపీఓలు మార్కింగ్ చేసిన వెంటనే పనులు ప్రారంభించేలా పూర్తి చేసిన వెంటనే బిల్లులు అప్‌లోడ్ చేసే విషయంలో కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ రవికుమార్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ప్రభాకర్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి: సీఐ

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని క్రైమ్ సీఐ ఉమామహేశ్వరరావు సూచించారు. ఆపోలో మహిళా సాధికారత, సెల్ సైబర్ నేరాల నివారణపై ప్రత్యేక సదస్సును ప్రాంగణంలో మంగళవారం నిర్వహించారు. ఆన్‌లైన్ ముప్పుల నుండి తమను తాము రక్షించుకోవటానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను కల్పించేందుకు మహిళలను సాధికారత చేయడమే లక్ష్యంగా నిర్వహించిన సదస్సులో 180 మంది విద్యార్థులు పాల్గొని, సైబర్ నేరాల వివిధ కోణాలు, ఆన్‌లైన్ వేధింపులు, గుర్తింపుల దోపిడీ, ఫిషింగ్ స్కాముల గురించి అవగాహన పొందారు. పోలీసు అధికారి పల్లి ఉమామహేశ్వరరావు సైబర్ నేరాల లక్షణాలను గుర్తించడం, వ్యక్తిగత సమాచారాన్ని రక్షించడం వంటి సంఘటనలు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎఐఎంఎస్ఆర్ అసోసియేట్ డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్ ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ భద్రత, భద్రత ప్రాధాన్యతను ఉద్ఘాటించారు. ఆపోలో మహిళా సాధికారత సెల్‌లో కన్వీనర్ డాక్టర్ హసీనా, కో-కన్వీనర్ డాక్టర్ షానీ, సభ్యులు డాక్టర్ కల్యాణి, డాక్టర్ దివ్య, డాక్టర్ షెహ్నాజ్, డెనికా, మంగళ గౌరి లు సభ్యులుగా ఉన్నారు. వీరు విశ్వవిద్యాలయంలో మహిళల భద్రత, సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం మహిళలు, బాలికలపై వివిధ రకాల దోపిడీని నివారించేందుకు, సాధికారత చేయడంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.


మాట్లాడుతున్న సిఐ ఉమామహేశ్వరరావు

డ్రైనేజీ, రోడ్ల పరిశీలన

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : నగరపాలక పరిధిలోని ఐదవ వార్డు పోలీస్ కాలనీ వద్ద డ్రెయినేజీని కమిషనర్ పి నరసింహప్రసాద్ మంగళవారం పరిశీలించారు. కౌన్సిల్ సమావేశంలో కాలువ ను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆదేశాల మేరకు కమిషనర్, స్థానిక కార్పొరేటర్, ఇంజనీరిం గ్ అధికారులు పోలీస్ కాలనీ వద్ద కాలువను పరిశీలించారు. కాలువ అవుట్లెట్ విషయమై చర్చించారు. అనంతరం కట్టమంచి బైపాస్ రోడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈ వెంకటరామి రెడ్డి, కార్పొరేటర్ హరిణిరెడ్డి, ఏఈ లోకేష్, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.


డ్రెయినేజీలు, రోడ్లపై చర్చిస్తున్న కమిషనర్ నరసింహ ప్రసాద్

రోడ్ల విస్తరణకు సహకరించండి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : చిత్తూరు నగరంలో ప్రధాన రోడ్ల విస్తరణకు పార్టీలకు అతీతంగా నాయకులు, ప్రజలు సహకరించినప్పుడే చిత్తూరు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పేర్కొన్నారు. నగరంలో కట్టమంచి రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి దుర్గమ్మ గుడి వరకు ఉన్న ప్రధాన రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ఎమ్మెల్యే, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం ఉదయం పరిశీలించారు. రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి గాంధీ విగ్రహం వరకు, ఇక్కడ నుండి ఎమ్మెస్సార్ సర్కిల్ వరకు, చౌడేశ్వరి ఆలయం నుంచి దుర్గమ్మ గుడి వరకు చిత్తూరు మాస్టర్ ప్లాన్, రోడ్డు డెవలప్‌మెంట్ ప్లాన్ ప్రకారం విస్తరణ పనులు చేపట్టడంపై నగరపాలక అధికారులతో చర్చించారు. ఎక్కడెక్కడ ఎంత వెడల్పు అవసరం ? మార్కింగ్ ఎక్కడ వరకు వేస్తున్నారు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై చర్చించారు. రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్ ప్రకారం రోడ్డు విస్తరణ చేపట్టడంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముందు ప్రభుత్వ స్థలాలు తీసుకోవడం, కోర్టులో ఉన్న స్థలాలు ఏమి చేయాలి? అనే అంశాలపై చర్చించారు. దుర్గమ్మ గుడి వద్ద ఆలయానికి ఇబ్బంది లేకుండా రోడ్డు నిర్మాణం చేపట్టడంపై చర్చించారు. రోడ్డు విస్తరణ పనులను సత్వరం ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, చుడా ఛైర్మన్ కె హేమలత, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, ఎసీపీ నాగేంద్ర, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


మాతా శిశు మరణాలు లేకుండా సేవలందించాలి

సమీక్షా సమావేశంలో ఎంసిహెచ్ నోడల్ అధికారి ఆదేశం

ప్రజాశక్తి చిత్తూరు అర్బన్: మాతా, శిశు మరణాలు లేకుండా వైద్యులు సేవలు అందించాలని ఎంసిహెచ్ నోడల్ అధికారి డాక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఒ ప్రభావతి దేవి ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఎంసిహెచ్ నోడల్ అధికారి డాక్టర్ హనుమంతరావు ఆధ్వర్యంలో మాత శిశు మరణాలపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. నవంబరులో నిర్వహించిన సమావేశంలో 1 మాతృ, 9 శిశు మరణాలపై సంబంధిత వైద్యాధికారులు, బంధు వర్గం, సూపరువైజర్లు, ఏఎన్ఎంలు అంగన్వాడీ, ఆశ కార్యకర్తలతో మాతా శిశు మరణాల కారణాలపై ప్రత్యక్షంగా సమీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ మాత శిశువుల మరణాల కారణాలు తిరిగి పునరావృతం కాకుండా పక్కా యాక్షన్ ప్లాన్ తో సేవలు అందించాలన్నారు. గర్భస్థ సమయం నుంచి 4 డాక్టర్ చెకప్‌లు, రక్తహీనత రాకుండా, పౌష్టికాహార ప్రాముఖ్యతపై, జెఎస్‌వై, జెఎస్ ఎస్‌కే, సీఎం ఎస్ఎంఎ, పిఎంవి వి వై అన్ని ఉచిత సేవలను ఉపయోగించుకోవడం, హాస్పిటల్ డెలివరీస్‌పై, హానికర లక్షణాలు కనిపించిన వెంటనే 108 ద్వారా రిఫరల్‌పై జాగ్రత్తలు పాటించాలని సూచించారు. శిశువులలో తల్లిపాలు ప్రాముఖ్యత, ప్రాణాంతకమైన వ్యాధి నిరోధక టీకాలను ముందుగానే వేయించి మాతృశిశు మరణాలు నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ ప్రభావతి, డాక్టర్ జానకిరావు, డాక్టరు ఉషశ్రీ, డాక్టర్ లత, డాక్టర్ సునంద, డాక్టర్ శ్రీదేవి, వివిధ డాక్టర్లు, ఐసిడిఎస్ పిడి హేమావతి, 108 మోహన్ బాబు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



సమీక్షిస్తున్న ఎంసిహెచ్ నోడల్ అధికారి డాక్టరు హనుమంతప్ప


బంగారుపాలెంలో అలుముకున్న దట్టమైన పొగమంచు

పొగ మంచు.. అనారోగ్య భయం..!

ప్రజాశక్తి- బంగారుపాలెం: బంగారుపాలెం మండలంలో ఉదయం 7 గంటలకు దట్టమైన పొగ మంచు కనిపించింది. ఈ మంచు వల్ల మనుష లకు, మామిడికి చెట్లకు అనారోగ్యం ఏర్పడు తుం దని ప్రమాదకరమని పలువురు తెలిపారు.

ప్రభుత్వ బీమా చెల్లింపు తక్కువ


మామిడి రైతు ఆవేదన

ప్రజాశక్తి -బంగారు పాళెం: మామిడి రైతులకు ప్రభుత్వం అందించే బీమా చెల్లింపు చాలా తక్కువని మామిడి రైతు ఆవుల శాంతమూర్తి ఆవేదన వ్యక్తం చేశాడు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మామిడి రైతుల బీమా చెల్లింపు ఎకరాకు సరాసరి 1750 రూపాయలు ఉందని బీమా వర్తింపు తక్కువ ఉందని దానికి షరతులు విధించడం మామిడి రైతులను ఇబ్బందికి గురి చేస్తోందన్నారు. శాస్త్రవేత్తలు ఒకసారి పరిశీలించి మామిడి దిగుబడులను నష్ట అంచనా వేసి అందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించి పరిశీలించాలని వాతావరణంలోని మార్పులు సహజంగా వస్తాయని వాటిని నిర్మూలించేందుకు కాదన్నారు. వీటన్నిటిని పరిశీలించి మామిడి రైతులను కోలుకునే విధంగా బీమాలను ఏర్పాటు చేయాలన్నారు.


మాట్లాడుతున్న మామిడి రైతు శాంతమూర్తి

నేటమ్స్ షుగర్స్ పరిధిలో మండలాలు ఎస్ఎస్‌జే షుగర్స్‌కు కేటాయింపు

ప్రజాశక్తి -విజయపురం (నగరి) :నేటమ్స్ షుగర్స్ పరిధిలో గతంలో చెరకు సాగుచేస్తున్న మండలాలను ఆంధ్రప్రదేశ్ కేన్ కమిషనర్ అమరావతి వారు నెలవాయిలోని ఎస్ఎస్‌జే షుగర్స్‌కు కేటాయించినట్లు చిత్తూరు డిప్యూటీ కేన్ కమిషనర్ జాన్ విక్టర్ తెలిపారు. మంగళవారం నగరి డివిజన్ చెరకు రైతుల సమావేశంలో ఆయన ఈ మేరకు వివరాలు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా నింద్ర మండలంలోని నేటమ్ షుగర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ మూతబడి వుండడంతో స్థానికుల వినతి మేరకు నేటమ్ షుగర్స్ పరిధిలోని చెరకు సాగు మండలాలు అయిన పుత్తూరు, నారాయణవనం, నింద్ర, నాగలాపురం, కేవీబీ పురం, విజయపురం, నగరి, పిచ్చాటూరు మండలాలను నెలవాయిలోని ఎస్ఎస్‌జే షుగర్స్ అండ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్‌కి తాత్కాలికంగా కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ ప్రాంత చెరకు రైతులందరు ఇది గమనించాలని ఇతర రాష్ట్రాలకు చెరకు సరఫరా చేసి నష్టపోనవసరం లేదన్నారు. ఇకపై ఎస్ఎస్‌జే షుగర్స్‌లోనే ఒక వరుస క్రమంలో ప్రాధాన్యత ప్రకారం కట్టింగ్ పర్మిట్లు పొంది చెరకు సరఫరా చేసుకోవచ్చన్నారు. ఫ్యాక్టరీ వారు కూడా అక్కడి రైతులకు అందించే అన్ని సౌకర్యాలను, సౌలభ్యాలు ఈ మండలాల రైతులకు కూడా అందిస్తున్నారన్నారు. చెరకు పేమెంట్ల విషయంలోనూ రైతులకు ఎక్కడ ఇబ్బంది రాకుండా వుండేందుకు తగు చర్యలు తీసుకోవాలని మేనేజ్‌మెంట్‌కు సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌జే షుగర్స్ వైస్ ప్రసిడెంట్ సి రాధాకృష్ణన్, అడ్వైసర్ కేన్ యం కృష్ణన్, ఎజియం కెన్ కె వరదరాజన్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చిత్తూరు డిప్యూటీ కేన్ కమిషనర్ జాన్ విక్టర్

సిఆర్‌రెడ్డి కి ఘన నివాళి

ప్రజాశక్తి -గంగవరం: సర్ కట్టమంచి రామలింగారెడ్డి జయంతి సందర్భంగా మండలం లోని కీలపట్ల ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి తులసినాథం నాయుడు మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలిగా కీర్తి గడించిన రామలింగారెడ్డి చిత్తూరు జిల్లా వాసి కావడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ స్థాపకుడుగా మొదటి ఉపకులపతిగా విద్యారంగానికి ఎనలేని కృషి చేశారన్నారు. కవిగా, రచయితగా వ్యాసకర్తగా, సాహిత్య విమర్శకునిగా, ఆర్థికవేత్తగా విశేష సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దామోదరం విద్యార్థులు పాల్గొన్నారు.


సిఆర్‌రెడ్డిని నివాళులర్పించిన తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు తులసినాథంనాయుడు

బాడీ బిల్డర్‌కు అభినందన

ప్రజాశక్తి-కుప్పం టౌన్ : బాడీ బిల్డర్, కుప్పం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి దినేష్‌ను బిసిఎన్ విద్యా సంస్థల అధినేత బిసి నాగరాజు, కుప్పం ఇంజనీరింగ్ కళాశాల వైస్ ఛైర్మన్ డాక్టర్ సునీల్ రాజు మంగళవారం ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా బిసిఎన్ విద్యా సంస్థల అధినేత మాట్లాడుతూ ఇటీవల గోవాలో నిర్వహించిన ఆల్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీలలో తమ కళాశాల ఎంబీఏ మొదటి సంవత్సరం విద్యార్థి దినేష్ పాల్గొన్నారని తెలిపారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆ విద్యార్థి స్వర్ణ పతకం సాధించడం కళాశాలకే గర్వకారణమన్నారు. త్వరలో నిర్వహించనున్న అంతర్జాతీయ బాడీ బిల్డర్స్ పోటీలలో దినేష్ పాల్గొననున్నారని, ఆ పోటీలలో సైతం తమ కళాశాల విద్యార్థి ఉత్తమ ప్రతిభ కనపరిచి విజయం సాధిం చాలని ఆకాంక్షించారు. ఆ కళాశాల ఉపాధ్య క్షులు మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థు లకు దినేష్ మార్గదర్శకంగా నిలిచారని, అంతర్జాతీయ పోటీలలో పాల్గొనడానికి అతనికి కళాశాల తరఫున అన్ని సహా య సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమములో బిసిఎన్ విద్యాసంస్థల సీఈఓ సాగర్ రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు సుధాకర్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టరు భాస్కరన్, ఫిజికల్ డైరెక్టర్ సతీష్ కుమార్, పిఆర్ఓ ప్రవీణ్ కుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


దినేష్‌ను అభినందిస్తున్న బిసిఎన్ విద్యా సంస్థల అధినేత బిసి నాగరాజు

భూ వివాదాల సత్వర పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

- ఆర్‌డీవో భవాని

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండల వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల సత్వర పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆర్‌డీవో భవాని అన్నారు. డిసెంబర్ 6 నుంచి 8 జనవరి 2025 వరకూ వీటిని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కోగిలేరులో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆర్‌డీవో భవాని హాజరయ్యారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ తగాదాలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించిందని, రెవెన్యూ సదస్సుల్లో వివిధ అర్జీల పరిష్కారాన్ని కూడా రోజువారీ పరిశీలించాలని ఆదేశించారు. బాధితులకు తెలుగులోనే రసీదు, ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతుల నుంచి 107 అర్జీలు వచ్చాయని, అందులో రైతులు సాగు చేసుకుంటున్న భూ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయలేదని, ముటేషన్లు, అన్నదమ్ముల భాగ పరిష్కారాలు వంటి సమస్యలను, రైతులు రెవెన్యూ సదస్సులో అర్జీలు అందాయని వీటన్నిటిని పరిష్కరిస్తామని తహశీల్దారు ప్రసన్నకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసన్నకుమార్, సర్పంచ్ రమేష్ బాబు,మాజీ ఎంపీపీ మురళి,మాజీ వీఆర్వో చెంగారెడ్డి, నాయకులు శివన్న రైతులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న ఆర్‌డీవో భవాని

మానవ హక్కులపై అందరికీ అవగాహన అవసరం

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : కుప్పంలో మానవ హక్కుల దినోత్సవం వివిధ విద్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణ పరిధిలోని సామగుట్టపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దీనదయాళ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ నారాయణమూర్తి అధ్యక్షతన విద్యార్థులకు మానవ హక్కులపై అవగాహన కల్పించారు. పరమసముద్రం కస్తూరి గాంధీ గురుకుల పాఠశాలలో కార్యక్రమానికి ఇండియన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు జామెంట్రి బాక్సులను పంపిణీ చేశారు.



మాట్లాడుతున్న సిఎస్ఆర్ కళాశాల వ్యవస్థాపకులు లోకేష్

గుడిపాల: స్థానిక సిఎస్ఆర్ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కళాశాల వ్యవస్థాపకులు లోకేష్ మాట్లాడుతూ, మనిషి జీవితంలో స్వేచ్ఛ, సమానత్వం కల్పించే మానవహక్కుల ఉద్దేశం న్నా రు. కుల, మత వర్గ, వర్ణ భేదాలు లేకుండా అందరికీ మానవ హక్కులు మన రాజ్యాంగం ప్రసాదించిందన్నారు. వ్యక్తులందరూ స్వేచ్ఛగా జీవించడానికి మానవ హక్కులు తోడ్పడుతాయన్నారు. కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి పుట్టుకతోనే కొన్ని హక్కులు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్జున్, అధ్యాపకులు రంజిత్ కుమార్, గాయత్రి, ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్వేటినగరం: విద్యార్థి దశ నుండి రాజ్యాంగం ఇచ్చిన ప్రతి పౌరుడికి లభించిన హక్కుల సాధనకై పోరాడటం అలవర్చుకోవాలని డీఎంప్లరం హెచ్ఎం కేశవులు పేర్కొన్నారు. జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పాఠశాల ఆవరణలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక హక్కులకోసం పోరాడటంతో పాటు విధులపై బాధ్యతగా మెలగాలని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయిని హరిత విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం రెడ్డి, వెంకటరమణయ్య, తిరుమలకాంత, చిన్నయ్య చెట్టి, ఢిల్లీబాబు, రాములు, రంజిత్ కుమార్, మాలతి, సుమతి, హరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

పలమనేరు: పలమనేరు పట్టణంలో ఉన్న చైతన్య కాలేజీలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ క్రయింగ్ కంట్రోల్ ఫోర్స్, పలమనేరు మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ స్థాపకులు మాదేష్ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ హక్కుల గురించి ప్రత్యేకంగా తెలుసుకోవాలని, హక్కుల ఉల్లంఘనపై సంయుక్తంగా పోరాటం చేయాలని ఆయన తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అధ్యాపకుల సూచనల మేరకు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ అత్యున్నత స్థాయికి ఎదగాలంటే క్రమశిక్షణతో సంకల్ప బలంతో ముందుకు వెళ్లాలని సూచించారు. తనకు చదువు చెప్పిన అధ్యాపకుల సమక్షంలో ఇంతటి గొప్ప కార్యం చేయడం చాలా గర్వంగా ఉందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి ఆయనకు చదువు చెప్పిన అధ్యాపకులు



పలమనేరులో

కృష్ణారెడ్డి, త్యాగరాజులు పాల్గొని మాదేశ్ గొప్పతనాన్ని వర్ణించారు. సీనియర్ అడ్వకేట్ ఎల్ భాస్కర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం లో ఉన్న ఆర్టికల్స్, చట్టాలు ప్రతి ఒక్కరికి వర్తిస్తాయని అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాలని విద్యార్థులు తప్పుదారిన వెళ్లి విలువైన జీవితాలు పాడు చేసుకోవడం సబబు కాదని ఆయన తెలిపారు. అనంతరం నేషనల్ హ్యూమన్ రైట్స్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ సభ్యులు చేత ముఖ్య అతిథిగా విచ్చేసిన వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ అడ్వకేట్ ఎల్ భాస్కర్, సీనియర్ అడ్వకేట్ హరిప్రసాద్ ఖాన్, పలమనేర్ మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ ప్రకాష్, నేషనల్ హ్యూమన్ రైట్స్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ చైర్మన్ అండ్ నేషనల్ ప్రెసిడెంట్ మాదేష్, నేషనల్ సెక్రెటరీ రాజేష్, నేషనల్ జనరల్ సెక్రెటరీ త్యాగరాజులు, నేషనల్ కోఆర్డినేటర్ రాజారెడ్డి, పలమనేర్ జనరల్ సెక్రెటరీ మహబూబ్ బాషా పాల్గొన్నారు.



రోడ్డు మరమ్మతుకు ప్రతిపాదనలు పంపండి: కలెక్టర్

ప్రజాశక్తి- గుడిపాల: గుడిపాల మండలంలోని ఎంసిఆర్ క్రాస్ నుండి తమిళనాడు సరిహద్దుకు వున్న ఆర్అండ్‌బి రోడ్డు పూర్తిగా గుంతలు ఏర్పడింది. ఈ విషయాన్ని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కలెక్టర్ సుమిత్ కుమార్ ఎమ్మెల్యేతో కలిసి ఈ రోడ్డును పరిశీలించారు. తక్షణ చర్యలో భాగంగా గుంతలను పూడ్చేందుకు అవసరమైన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని ఆర్అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నగర మేయర్ అముద, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, పిఆర్ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాంధీ, మనోహర్, శ్రీనివాసులు, టిడిపి నాయకులు సుబ్రహ్మణ్యంనాయుడు, అనిల్, హరిప్రసాద్, ధనంజయ నాయుడు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -గుడిపాల: మాటల్లో అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పేర్కొన్నారు. అభివృద్ధి కూడా గుడిపాల మండలంలోని గుడిపాలలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు సిమెంట్ రోడ్లను ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదని, పల్లెల్లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అభివృద్ధి పనులు ఊపందుకున్నాయన్నారు. వెంగమనాయుడు ఖండిగ, ముత్తేలూరు కు రూ.10 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ప్రారంభించి పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. మరిన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, కాలువల నిర్మాణం వేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో చుడా ఛైర్మన్ కఠారి హేమలత, డివిజనల్ ఇంజనీర్ ప్రసాద్ నాయుడు, గుడిపాల మండల టిడిపి అధ్యక్షులు సుబ్రమణ్యం నాయుడు,మాజీ ఎంపీపీ నాగరాజ్ యాదవ్,ధనంజయ నాయుడు పాల్గొన్నారు.

'చలో కలెక్టరేట్'ను విజయవంతం చేయండి

వైసిపి జిడి నెల్లూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృపాలక్ష్మి



ప్రజాశక్తి -వెదురుకుప్పం: కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతులు పడుతున్న ఇబ్బందులను పట్టించుకోకపోగా, రైతులను అభివృద్ధి పరిచే ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకపోవడంపై, రైతులను నిలువునా మోసం చేస్తూ పెట్టుబడి సాయం కూడా ఇవ్వకుండా, రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలను నీరుగార్చిన విధానంపై వైసిపి పోరాటానికి సిద్ధమైందని , ఈ నెల 13వ తేదీ నిర్వహించనున్న చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని వైసిపి గంగాధర నెల్లూరు నియోజవర్గ ఇన్‌ఛార్జి కృపా లక్ష్మి పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈనెల 13వ తేదీ చలో కలెక్టరేట్ చేపట్టామని ఉదయం 10.30 గంటలకు చిత్తూరు గిరింపేట దుర్గమ్మ ఆలయం నుండి ర్యాలీగా వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తామని తెలిపారు. నియోజక వర్గంలోని గంగాధర్ నెల్లూరు, పాలస ముద్రం, పెనుమూరు, శ్రీరంగరాజపురం, వెదురుకుప్పం , కార్వేటినగరం , మండలా లకు చెందిన వైసిపి నాయకులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు 'చలో కలెక్టరేట్ ' కార్యక్రమానికి తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు.



నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

కనకవల్లెమ్మకు నివాళి

ప్రజాశక్తి - వెదురుకుప్పం: మండలం పాతగుంట టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి పెద్దమ్మ కనకవల్లెమ్మ అనారోగ్యంతో మంగళ వారం మృతి చెందారు. సమాచారం అందు కున్న టిడిపి మండల అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి మోహన్ మురళి, స్థానిక నాయకులతో కలిసి ఆమె మృత దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట, ఎంపీటీసీ నాధముని నాయుడు, మాజీ ఎంపిటిసి భాస్కర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్ కుమార్, జనసేన నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆనంద్ రెడ్డి వున్నారు.

అభ్యంతరాలు ఉంటే తెలపండి

దేవాదాయ శాఖ కమిటీ సభ్యులు

ప్రజాశక్తి -గుడిపాల: మండలంలోని రఘునాథపురం గ్రామంలో వెలసిన పాళ్యంకొండ ఆంజనేయస్వామి దేవాలయానికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే దేవాదాయ శాఖలో తెలపాలని ఆ కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 13న కార్తీకదీపం వేడుకలు జరుగుతాయని ఈ కార్యక్రమానికి చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ హాజరవుతారని ఆ కమిటీ సభ్యులు తెలిపారు.

రామాలయానికి స్మార్ట్ అలారం లాక్స్ విరాళం



స్మార్ట్ అలారం లాక్స్ అందుకుంటున్న పూజారి

ప్రజాశక్తి -సోమల: మండల కేంద్రమైన సోమల పంచాయతీ అడుసుపల్లి గ్రామంలోని కోదండ రామాలయానికి గ్రామానికి చెందిన మేదర రమేష్ స్మార్ట్ అలారం లాక్స్ అందించారు. దొంగతనాలు చోటుచేసుకోకుండా ఒకవేళ ఎవరైనా దొంగతనానికి ప్రయత్నించి తలుపులు పగలగొట్టేం దుకు ప్రయత్నిస్తే అలారం మోగే విధంగా ఈ స్మార్ట్ అలారం లాక్స్ పనిచేస్తాయని దాత తెలిపారు. ఆలయ పూజారి రమేష్ దాత వద్ద నుండి స్మార్ట్ అలారం లాక్స్ అందుకున్నారు.

మాజీ జెడ్‌పిటిసి సుజాతమ్మ మృతి




సుజాతమ్మ (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి -విజయపురం: మాజీ జెడ్‌పిటిసి సుజాతమ్మ(74) మండలంలోని జంబాడ ఆమె స్వగ్రామంలో అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆమె 2006 స్థానిక సంస్థ ఎన్నికల్లో రమేష్ చంద్రప్రసాద్‌పై రెండు వేలు పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మాజీ మంత్రి రెడ్డివారి చెంగారెడ్డి సహకారంలో మండలంలో పలు అభివృద్ధి పనులు చేశారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు స్వగ్రామం జంబాడలో అంతిమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని టిడిపి నాయకులు, ఆమె సోదరుడు లక్ష్మీపతిరాజు తెలిపారు.

ప్రత్యేక ప్రతిభావంతులకు యుడిఐడి కార్డు ఉండాలి

- వికలాంగుల సేవా సమితి అధ్యక్షుడు చిన్న గుర్రప్ప



ప్రజాశక్తి -పలమనేరు: ప్రతి ప్రత్యేక ప్రతిభావంతుడు యుడిఐడి కార్డు కలిగి వుండాలని వికలాంగుల సేవా సమితి అధ్యక్షులు చిన్నగుర్రప్ప పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల వికలాంగులు త్వరలో జరగబోవు ప్రత్యేక ప్రతిభావంతుల పరికరాల శిబిరానికి అర్హులైన ప్రతి ఒక్కరూ యూడిఐడి కార్డు కలిగి ఉండాలి, ఒకవేళ లేని పక్షంలో స్థానిక సచివాలయంలో కార్డు కోసం అప్లై చేసుకుంటే వారు అక్నాలెడ్జిమెంటు ఇస్తారని దాన్ని తీసుకువచ్చి వికలాంగుల శిబిరాల్లో పరికరాలు తీసుకోవచ్చని తెలిపారు. యుడిఐడి కార్డుతో పాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కావాల్సిన ధృవపత్రాలతో పాటు ఫొటోలు అందజేయాల్సి వుంటుందని ఈ అవకాశాన్ని ప్రతి ప్రతిభావంతుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భూ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: ఎమ్మెల్యే

ప్రజాశక్తి -గుడిపాల : రైతుల భూ సమస్యలపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. గుడిపాలలో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తమ భూముల సమస్యలు వుంటే అధికారులకు విన్నవించి పరిష్కరించుకోవాలన్నారు. సమగ్ర సర్వే, చర్చలు ద్వారా క్లిష్టమైన సమస్యలను పరిష్కరించుకొని గ్రామాల్లో సామరస్యంగా మెలగాలన్నారు. ఇళ్లు, పొలాల భూ సమస్యలు సామరస్యంగా పరిష్కరించుకుని తగిన రక్షణ కల్పించుకోవాలని ఉద్దేశంతోనే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో తహశీల్దారు చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సుమతి, మండల టిడిపి అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ ఎమ్మెల్యే గాంధి, తుమ్మల సాంబశివ నాయుడు, ధనంజయ నాయుడు పాల్గొన్నారు.

తవణంపల్లి: మండలంలో మత్యం గ్రామంలో తహశీల్దారు సుధాకర్ ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. మెడిటేషన్ రి సర్వే ఆర్ ఓ ఆర్ ల్యాండ్ గ్రాఫింగ్ ఫ్రీ హోల్డ్ అసైన్మెంట్ సమస్యలను వినతిపత్రం ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తామని తహశీల్దారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గజేంద్ర కానిస్టేబుల్ సతీష్, సంధ్య, ఎండోమెంట్ అధికారులు ఈవో డి వెంకట రాయులు, పి గీత, మండల సర్వేరు ఆర్ ఐ నడుమత్యం దిగుమత్యం గ్రామంలో ఆలయాలను సందర్శించి సర్వే చేసి హద్దులు గుర్తించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ మురళీకృష్ణ, ఆర్ ఐ జీవన్ సాగర్, శ్రావణ్ కుమార్, షణ్ముగం, భార్గవి, ఎంపిటిసి రెడ్డప్ప రెడ్డి, సర్పంచ్ ఇందిర, రెవెన్యూ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



సదుం లో

సదుం : సదుం మండల తహశీల్దారు మారూఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో చెరుకువారి పల్లి సచివాలయంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. జోగి వారిపల్లి, చెరుకువారిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రైతుల అత్యధికంగా రైతులు భూ సమస్యలపై ఆర్జీలు ఇచ్చారు. మొత్తం 43 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు విశ్వనాథరెడ్డి, కేశవరెడ్డి, రామకృష్ణారెడ్డి, సర్పంచ్ ఐశ్వర్య మునిరాజా, డిటి కుమార్, వీఆర్వో వెంకటరమణ, సర్వేయర్ సతీష్, తలారి గంగయ్య, రైతులుపాల్గొన్నారు.

రొంపిచర్ల : రొంపిచర్ల మండలం తహశీల్దారు పి కిరణ్‌కుమార్ పర్యవేక్షణలో పెద్ద గొట్టిగల్లులో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పుంగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి హాజరయ్యారు. భూములకు సంబంధించి మ్యుటేషన్, ఎల్ఈసి, భూమి తగాదాలు, ప్రభుత్వ భూమి ఆక్రమణ, భూమికి సంబంధించి అభ్యంతరాలు తదితర సమస్యలు గురించి వివరించారు. ఈ సదస్సులో 17 అర్జీలు స్వీకరించి సమస్యలను 45 రోజులలోపు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రొంపిచర్ల మండల



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్

అధ్యక్షుడు, రాష్ట్ర బీసీ కమిటీ డైరెక్టర్ ఉయ్యాల రమణ, పెద్ద గొట్టిగల్లు టిడిపి అధ్యక్షుడు సి ఓబులేశ్వర్ రెడ్డి, ఆర్ఎస్ డిటి లోకేష్, ఆర్ఐ సుధాకర్ నాయక్, సీనియర్ అసిస్టెంట్ ఎస్ ముబారక్, వీఆర్వో సురేంద్ర, సచివాలయ సర్వేయర్ మానస, వీఆర్ఏలు దాము పాల్గొన్నారు.


చౌడేపల్లి: చౌడేపల్లి మండలం పంచాయతీ కేంద్రం చారాల సచివాలయం వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 31 మంది రైతులు వినతి పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దారు హనుమంతు, ఆర్ఐ భారతి, మండల సర్వేయర్ గుణశేఖర్, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: గంగాధరనెల్లూరు మండలం అంబోధరపల్లె సచివాలయంలో మంగళవారం రెవెన్యూ గ్రామసభను అధికారులు నిర్వహించి, అనంతరం ప్రజల నుంచి అర్జీలను తహశీల్దారు చంద్రశేఖర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఆర్‌బికె అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ బాబురెడ్డి, ఆర్ఐ ఏకాంబరం, విఆర్ఓ హరిబాబురెడ్డి, పలువురు రైతులు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

బంగారుపాలెం: దారి సమస్యను తమశీల్దారు బాబు రాజేంద్రప్రసాద్ పరిశీలించారు. మంగళవారం మండలంలోని తంబుగానిపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ గ్రామస్థాయిలో దారి సమస్యలు అధికంగా వస్తున్నాయని ప్లాన్ మార్క్ ఉన్న వాటికి రెవెన్యూ సిబ్బంది పరిష్కరిస్తారని ,ప్లాన్ మార్క్ లేని వాటికి గ్రామస్తులు అందరూ సహకరిస్తే సమస్యను పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సదస్సులో 15 అర్జీలు వచ్చాయని వీటన్నింటి తహశీల్దార్ స్వయంగా పరిశీలించి ప్రజలతో మాట్లాడి వాటికి రసీదులు ఇచ్చారన్నారు. వివిధ సమస్యలపై వచ్చిన ఆర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధుసూదన్, మండల సర్వేయర్ లావణ్య విఆర్ఓ లు సురేంద్ర, రఘునాథ్ ,సునీల్, నాగరాజ్, రూపేష్, వెంకటరత్నం, పాటు విలేజ్ సర్వేర్ సుజిత్ లతోపాటు సచివాలయ సిబ్బంది ధనీఫ్ పాల్గొన్నారు.



గంగాధర నెల్లూరులో



మారూఫ్ హుస్సేన్‌ను సన్మానిస్తున్న ఏపీ జేఏసీ నాయకులు

మారూఫ్ హుస్సేన్‌కు సన్మానం

ప్రజా శక్తి - సదుం : ఏపీ జేఏసీ ఛైర్మన్, సదుం మండల తహశీల్దారు మారూఫ్ హుస్సే న్ ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జాయింట్ సెక్రెటరీ, చెరుకు వారి పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఉదయ భాస్కర్ మంగళవారం శాలువా కప్పి అభినం దించారు. ఈ కార్యక్రమంలో డిటి కుమార్, ఏఎస్ఓ విజయ్ కుమార్, వీఆర్వో మహబూబ్, బాషా పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం దినోత్సవం సందర్భంగా హ్యూమన్ రైట్స్ సంఘం అధ్యక్షులు ఢిల్లీ బాబు డైరెక్టర్ శాంతి కుమార్‌తో కలిసి సభ్యులు మంగళవారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఆర్‌పురం ఏఎస్ఐ వెంకటేశ్వర్లు మానవుల హక్కుల గురించి వారి జీవనశైలిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఢిల్లీబాబు, మండల డైరెక్టర్ శాంతి కుమార్, చంద్రశేఖర్ , గోవిందరాజులు ఆలీఅబ్బాస్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



తీర్థ ప్రసాదాలు అందిస్తున్న బోయకొండ గంగమ్మ ఆలయ ఈవో

బోయకొండ గంగమ్మ సేవలో ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చౌడేపల్లి: బోయకొండ గంగమ్మ ఆలయాన్ని కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్య రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ మేరకు ఆలయ ఈవో ఉప కమిష నర్ ఏకాంబరం అధికార సిబ్బంది ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం మండపంలో వేద ఆశీర్వాచనం తర్వాత పవిత్ర తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు. అనంతరం అమ్మవారి చరిత్రను అర్చకులు ఆయనకు వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికార సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

సమస్యలపై ఫిర్యాదు చేయండి: జనసేన

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి సమస్యలు, రోగుల ఇబ్బందులు తొలగించేందుకు జనసేనకు ఫిర్యాదు చేయాలని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జి కోటా వినుత పిలుపునిచ్చారు. మంగళవారం ఆమె ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేశారు. గర్భిణీలు, రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయని వినుత చెప్పారు. వైద్యులు తీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రికి అవసరమైన మౌళిక వసతుల కల్పనపై సీఎం, డెప్యూటీ సీఎంల దష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని రోగులు, వైద్యులకు హామీ ఇచ్చారు. అనంతరం ఆసుపత్రిలో జనసేన ఫిర్యాదుల బోర్డును ఏర్పాటు చేశారు.

ముగ్గురు బాలికలను కాపాడిన పోలీసులు

ప్రజాశక్తి - తడ:

తిరుపతి జిల్లా తడ పోలీసు స్టేషన్ పరిధిలోని తడలో రైల్వే స్టేషన్ రోడ్డు లోని చంద్రమౌళి మెడికల్ షాప్ వద్ద ముగ్గురు బాలికలు భయం భయంగా వుండగా స్థానికులు చూసి అనుమానంతో తడ పోలీసు వారికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని బాలికలను విచారించగా వారు ముగ్గురు వేదాయపాళెం లోని మహిళా శిశు సంరక్షణ సంస్థ నుండి పారిపోయి వచ్చినట్లు తెలిపారు. వేదాయపాళెం పోలీసు వారికి తడ పోలీసులు సమాచారం ఇవ్వగా అక్కడ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.పెను ప్రమాదం తప్పిందని అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని బాల భారతి స్కూల్, శ్రీ విద్యా వికాస్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ జాతీయస్థాయి కరాటే పోటీల్లో పలువురు విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా మంగళవారం కోట మండలంలోని విద్యానగర్ లో ఉన్న బాల భారతి స్కూలు శ్రీ విద్యా వికాస్ పాఠశాలల యాజమాన్యాలు మాట్లాడుతూ జాతీయస్థాయిలో చిలకలూరిపేటలో నిర్వహించిన జాతీయస్థాయి కుంగ్ పూ, కరాటే కాంపిటేషన్లో బాల భారతి స్కూల్ నుండి వై జె దీప్,జి.జస్వంత్ లు బంగారు పతకాలు సాధించగా, మై మోక్షదీప్ వెండి పతకం సాధించగా, పి.పవన్ కళ్యాణ్ ఎన్.జస్వంత్ లు కాంస్య పతకాలు సాధించారన్నారు. పథకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం కర్రా.శ్రీనివాస మూర్తి,కర్రా.వెంకటరమణమూర్తి కరాటే మాస్టర్ హరిబాబు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. విద్యా వికాస్ స్కూల్లోని పి. హేమంత్,ఎన్.అక్షరా లు వెండి పతకాలు సాధించగా, ఈ.ఏశ్విత కాంస్య పతకం సాధించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మధుసూదన్ కరాటే మాస్టర్ హరిబాబు, తల్లిదండ్రులు అభినందించారు..



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

యంత్రాలతో ఇసుక తవ్వితే జైలు: ఆర్‌డీవో


ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:

నదులు, కాలువల్లో యంత్రాలతో ఇసుక తవ్వి తరలిస్తే జైలుకు పంపు తామని శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డి హెచ్చరించారు. శ్రీకాళహస్తి మండలం పుల్లారెడ్డికండ్రిగ స్వర్ణముఖి నదిలో ఇసుక తవ్వుతున్న జేసీబీని ఆర్డీవో మంగళవారం అడ్డుకున్నారు. మొదటి తప్పు కింద వదిలి పెట్టారు. మరో సారి పట్టుబడితే జైలుకు పంపుతానని హెచ్చరించారు.



అందరి సహకారంతోనే అభివృద్ధి : ఎంపిపి

ప్రజాశక్తి -కార్వేటినగరం : అందరి సహకారంతోనే మండల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీపీ లత బాలాజీ అన్నారు. మంగళవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీపీ లతబాలాజీ మాట్లాడుతూ మండల శాఖ అధికారుల సమిష్టితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు సమస్యలను రానున్న జనరల్ బాడీ సమావేశం లోపు పరిష్కరించాలన్నారు. ఎవో హేమలత మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలు అందించా మన్నారు. ఎంఈవో విజయకుమార్ మాట్లాడు తూ గత సంవత్సరం ఎస్ఎస్‌సిలో 85 శాతం ఉత్తీర్ణత వచ్చిందని వాటిని ఈ ఏడాది అధిగమిస్తా మన్నారు. ఇందుకు అందరికి సహకారం అవసరమన్నారు. ఈనెల 7న మెగా పేరెంట్స్ సమావేశం విజయవంత మైందని ఎంఈవో తెలిపారు. డిప్యూటీ తహశీల్దారు త్యాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు సంవత్సరానికి మూడు సిలిండర్లు పంపిణీ చేస్తోందని, భూ సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారంలో తహశీల్దారు నాగరాజు ముందుంటారన్నారు. కొల్లాగుంటలోనే ఎరువులు అమ్మాలని ఎంపిటిసి శ్రీనివాసులురెడ్డి, పట్నం ప్రభాకర్ రెడ్డి ఏవోకు తెలిపారు. తాగునీటి పైపులు లైన్లు లీకేజీలు లేకుండా చూడాలని సర్పంచులు, కార్యదర్శులను ఆ శాఖ అధికారులు కోరారు. కృష్ణాపురం రిజర్వాయర్ లో 6 లక్షల చేపలను చేపట్టామని మత్స్య శాఖ అధికారి రామచంద్ర అన్నారు. అందరికి ఉపాధి పనులు కల్పిస్తామని ఏపీవో జహ్నవి తెలిపారు. పంచాయతీల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టడంతో గ్రామీణ రోడ్లు మెరుగు పడుతుందని ఎంపీడీవో టీ.చంద్రమౌళి అన్నారు. ముక్కారవాణి పల్లె ఆది ఆంధ్రావాడలో బర్రెల గ్రౌండ్ వర్షం పడితే చెరువును తలపిస్తుందని తగిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ గుణవతి లోకానంధం నాయుడు అధికారులను కోరారు. ముక్కారవాణి పల్లె గ్రామంలో బర్రెల గ్రౌండ్ కోసం ఏర్పాటు చేయాలని సర్పంచ్ అధికారులు తీసుకొచ్చారు.



మాట్లాడుతున్న ఎంపిపి లతబాలాజీ

జండ్లపేట వరకు బస్సు సౌకర్యాలు కల్పించాలని సర్పంచ్ శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో పశువైద్యాధికారి హేమ కుమార్, వైద్యాధికారిణి డాక్టర్ భువనేశ్వరి,ఎఈలు రామమూర్తి దినేష్, ఏపిఎం కవిత, సర్పంచులు, ఎంపీటీసీ లు పాల్గొన్నారు.